# నేను చేసిన అభివృద్ధే నన్ను గెలిపిస్తుంది

**● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్**



బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



గాంధీనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో.. ముఠా జయసింహ



బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్/ కవాడిగూడ/ చిక్కడపల్లి, నవంబర్ 28: పోటాపోటీ ప్రచార సభలు.. అగ్రనేతలు, అభ్యర్థుల రోడ్ షోలు.. పాదయాత్రలతో చేసిన శాసన సభ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు బీఆర్ఎస్ పార్టీ రోడ్ షో, భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రచార ఊపును కొనసాగించింది. ముషీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ పార్టీ వేలాది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. ఇందిరాపార్కు, లోయర్ ట్యాంక్‌బండ్, కవాడిగూడ, ఆర్‌టీసీ క్రాస్ రోడ్, చిక్కడపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ముషీరాబాద్, బోలక్‌పూర్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్‌లు, నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీని నిర్వహించి కారు గుర్తుకే ఓట్లు వేయాలంటూ నినాదాలు చేశారు. ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీని మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. స్థానికేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించాలని, నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండే తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీలో సంగిశెట్టి రాజ్‌కుమార్, ముఠా జయసింహ, వి. సుధాకర్‌గుప్త, ముచ్చకుర్తి ప్రభాకర్, బి. శ్రీనివాస్‌రెడ్డి, రావులపాటి మోజస్, నర్సింగ్ ప్రసాద్, శ్రీనివాస్, శ్యామ్, రాకేశ్, మల్లికార్జున్ రెడ్డి, బొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్



భోలక్‌పూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

● సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, ముషీరాబాద్ నియోజక వర్గంలో తాను చేపట్టిన అభివృద్ధే తనను రెండవ సారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు. గతంలో వచ్చిన మెజారిటీ కంటే రెట్టింపు మెజారిటీతో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు బీఆర్ఎస్ నేతలు మంగళవారం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి నిర్వహించిన ర్యాలీకి విశేష స్పందని లభించింది. వేలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమై ఇందిరాపార్కు, లోయర్ ట్యాంక్‌బండ్, ఎల్చీగూడ, రజక కాలనీ, బండమైసమ్మనగర్, ఎల్ఐసీ కాలనీ, అంబేద్కర్‌నగర్, భీమామైదాన్, అశోక్‌నగర్ చౌరస్తా మీదుగా కొనసాగింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగిశెట్టి జగదీష్, ఎన్నికల పరిశీలకులు ముదిగొండ మురళి, గోక నవీన్, జునేద్ బాగ్దాది, మల్లికార్జున్‌రెడ్డి, పరషరామ్, కవాడిగూడ, భోలక్‌పూర్, ముషీరాబాద్, గాంధీనగర్, అడిక్‌మెట్, రాంనగర్ డివిజన్‌ల అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయికృష్ణ, వై. శ్రీనివాస్, సబీల్ అహ్మద్, నర్సింగ్ ప్రసాద్, అరుణ్, ఎం. రాకేష్ కుమార్, బల్లా శ్రీనివాస్ రెడ్డి, ఆర్. మోజెస్, గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

